



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 10 నవంబర్ 2025 - పేజీలు 9


# సేవకు ప్రతిరూపమే కంచి కామకోటి పీఠం



- అనారోగ్యమే నిజమైన పేదరికం అందుకే ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం
- హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ మా నినాదం
- శంకర ఐ ఫౌండేషన్ సేవలు నిరుపమానం
- పెదకాకాని శంకర ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ కేంద్రాన్ని ప్రారంభించిన చంద్రబాబు
- పేదలకు నిస్వార్థంగా సేవ చేసే సంస్థలకు సహకరిస్తామని సీఎం హామీ



**పెదకాకాని మేజర్ న్యూస్:** అనారోగ్యమే నిజమైన పేదరికమని, అందుకే ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గుంటూరు జిల్లా పెదకాకాని శంకర కంటి ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఐదు దశాబ్దాలుగా శంకర ఆస్పత్రి పేదలకు ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో నడుస్తున్న శంకర కంటి ఆస్పత్రి లో నూతన భవన నిర్మాణ ప్రారంభోత్సవంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని, నిస్వార్థంగా సేవలు చేసే ఇలాంటి సంస్థలకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. మానవ సేవనే మాధవ సేవ అని నమ్ముతుంది కాబట్టే...కంచి పీఠం దేశ వ్యాప్తంగా కంటి ఆస్పత్రులు స్థాపించి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తోంది. జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యులు స్థాపించిన కంచి పీఠం ఆది నుంచి హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడుతోంది.

5 లో

### నేడే వాటర్ షెడ్ మహోత్సవ్ పై

## జాతీయ సదస్సు ప్రారంభం

**జాతీయ సదస్సు వేదికలను పరిశీలించిన ముఖ్య కార్యదర్శి**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరులో ఈ నెల 10, 11 తేదీల్లో రెండు రోజుల పాటు జరగనున్న జాతీయ స్థాయి సదస్సు వేదికలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం శశిభూషణ్ కుమార్ ఆదివారం పరిశీలించారు. గుంటూరు ఐటిసి వెల్కమ్ గ్రాండ్ హోటల్లో సోమవారం వాటర్ షెడ్ మహోత్సవ్ పై జాతీయ సదస్సు ప్రారంభం అవుతుంది. మంగళవారం గుంటూరు గ్రామీణ మండలం వెంగళాయపాలెంలో వాటర్ షెడ్ మహోత్సవ్ లో భాగంగా అమృత్ సరోవర్ క్రింద నిర్మిస్తున్న ఊర చెరువు పనులను, లయోలా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న జాతీయ సదస్సు వేదికను పరిశీలించారు. 21 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువును ఆహ్లాదకరంగా తయారు చేయడమే కాకుండా చుట్టూ చక్కటి ఉద్యాన వనంగా తీర్చిదిద్దుతున్నారు. చిన్నారులకు క్రీడా పరికరాలను, యోగ, వ్యాయామం చేయుటకు అనుగుణంగా పనులను చేపట్టారు. వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారు. ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర

మిగతా 5 లో..

### చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహమ్మద్‌కు

## రాష్ట్ర ఉర్దూ అకాడమీ "జీవిత సాఫల్య పురస్కారం"

**మంగళగిరి, మేజర్ న్యూస్:** ప్రముఖ చరిత్రకారులు, బహుగ్రంథ రచయిత సయ్యద్ నశీర్ అహమ్మద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉర్దూ అకాడమీ ప్రతి ఏడాది మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకుని జరుగు విద్యా దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తున్న "జీవిత సాఫల్య" పురస్కారానికి ఎంపికయ్యారు. ఈమేరకు ఆదివారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ముఖ్య కార్యనిర్వహణాధికారి షేక్ మహమ్మద్ గౌస్ పీర్ నుండి నశీర్ అహమ్మద్ వర్తమానం అందుకున్నారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో ముస్లిం జనసముదాయాలు నిర్వహించిన పాత్రను వివరిస్తూ గత మూడు దశాబ్దాలుగా విశేష కృషి చేస్తున్న నశీర్ 25 పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను రచించి వెలువరించారు. ఈ గ్రంథాలు ఉర్దూ భాషతోపాటుగా తెలుగు, హిందీ, తమిళం, కన్నడం, గుజరాతి భాషలలో వెలువడ్డాయి. శ్రీ నశీర్ అహమ్మద్ కేవలం చరిత్ర గ్రంథ రచన, ప్రచురణతో సరిపెట్టుకోకుండా స్వాతంత్ర్య సమర యోధుల త్యాగమయ, సాహసోపేత పోరాటాలను, స్వాతంత్ర్య సాధనలో వారి పాత్రను ప్రజలకు, ముఖ్యంగా యువత, విద్యార్థులకు తెలియపర్చుతూ పలు ప్రచార కార్యక్రమాలను

మిగతా 5 లో..



### శంకర్ కంటి ఆసుపత్రి ప్రాంతంలో

## పోలీసులు పటిష్ట బందోబస్తు



### ఈ నెల 12 ,13 తేదీల్లో

## తాగునీటి సరఫరాకు అంతరాయం

**- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగర పాలక సంస్థ పరిధిలోని సంగం జాగర్లమూడి హెడ్ వాటర్ వర్క్స్ నుండి గుంటూరు నగరమునకు క్లియర్ వాటర్ సరఫరా చేయు 700 యమ్.యమ్ డయా ప్రధాన పంపింగ్ లైనుపై సుద్దపల్లి గ్రామం వద్ద లీకు ఏర్పడి త్రాగునీరు వృధా అగుచున్నది. కావున ది. 12న సదరు లీకును అరికట్టుటకు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్

మిగతా 5 లో..

# మిర్చి యార్డు, శంకర్ విలాస్ వంతెన నిర్మాణ పనుల పరిశీలన





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** పట్టణం లో జరుగుతున్న మిర్చి యార్డు, శంకర్ విలాస్ వంతెన నిర్మాణ పనులను నగర మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు(నాని) తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం పరిశీలించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ మిర్చి యార్డ్ వద్ద పై వంతెన పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. మిర్చి యార్డ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం అడ్డంకి కాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపడతాం అని, శంకర్ విలాస్ బ్రిడ్జి జీజీహెచ్ వైపు డిసెంబర్ 15 తేదీలోపు 7 పిల్లర్లు పూర్తి అయ్యేలా పనులు జరుగుతున్నాయి. శంకర్ విలాస్ వైపు ఉన్న షాపులు తొలగించడంలో కొంత జాప్యం చోటు చేసుకుంది. వ్యాపారులు,ప్రజలు అర్థం చేసుకుని అభివృద్ధి కి సహకరించాలి.షాపుల యాజమాన్యం అడుగుతున్న నష్ట పరిహారం చెల్లించడం సాధ్యం కాదనీ,నగరపాలక సంస్థ మేయర్ కమిషనర్ చర్చల ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. కార్యక్రమంలో జీఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులు , ఆర్ అండ్ బి, జీఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేద బ్రాహ్మణుల అభ్యున్నతికి తోడ్పడతా

### వెలగలేటి గంగాధర్, ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా బిజెపి రాష్ట్ర మీడియా కోకన్వీనర్ వెలగలేటి గంగాధర్ విజయవాడ గొల్లపూడి లోని బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయం నందు కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చిరాం ప్రసాద్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘాలను కలుపుకొని బ్రాహ్మణుల అభ్యున్నతికి తోడ్పడుతానని కార్పొరేషన్ క్రెడిట్ సొసైటీ ద్వారా బ్రాహ్మణ విద్యార్థులకు విద్యా పథకాల ద్వారా యువతకు సంక్షేమ స్వయం ఉపాధి పథకాలు, మహిళలకు గ్రూప్ లోన్స్ స్వయం ఉపాధి పథకాలు అందే విధంగా కృషి చేస్తానని బ్రాహ్మణ కార్పొరేషన్ మరింత అభివృద్ధి చెందే విధంగా పనిచేస్తానని తెలిపారు నాకు ఈ అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారికి బిజెపి సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జి గారికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మరియు రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను కార్పొరేషన్ ఎండి దొరబాబు మేనేజర్ శ్రీనివాస్ కార్పొరేషన్, క్రెడిట్ సొసైటీ అధికారులు బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ బిజెపి రాష్ట్ర పబ్లిసిటీ అండ్ లిటరేచర్ కన్వీనర్ పాలపాటి రవికుమార్, దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం పాలకమండలి సభ్యులు అవ్వారు బుల్లబ్బాయి, పిట్టల గోవిందా, జనసేన జిల్లా కార్యదర్శి ఫణిశర్మ, శ్రీధర్ బాబు, ఈమని మాధవరెడ్డి, తాడువాయి రామకృష్ణ, వాసా పల్లవరాజు, శంకరప్రసాద్, తారక రామారావు తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

# చాయ్ విత్ జనసేన కార్యక్రమం: బోనబోయిన



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరంలోని నెహ్రూ నగర్ మెయిన్ రోడ్ వద్ద జనసేన కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ వార్డు ప్రెసిడెంట్ పులిగడ్డ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 'చాయ్ విత్ జనసేన' నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న బోనబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ 'చాయ్ విత్ జనసేన' పేరుతో వార్డు ప్రజలతో, జనసేన కార్యకర్తలు వీరమహిళలతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన కార్పొరేటర్ కి ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. గుంటూరు పట్టణంలో వారానికి ఒక వార్డులో ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చెయ్యడం, అక్కడి స్థానిక సమస్యలు, స్థానిక కార్యకర్తల మనోభావాలను తెలుసుకునే ఒక చక్కని వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుంది అని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలందరికి మేలు జరిగే విధంగా మనం ఎటువంటి కార్యాచరణాలు రూపొందించాలి, కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ప్రజలకు ఎటువంటి కార్యక్రమాలు చెయ్యాలి అనే అంశాన్ని చర్చించుకునేందుకు ఒక చక్కని అవకాశం దొరుకుతుంది అని. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం దిశగా వెయ్యవలసిన అడుగులపై ప్రతిఒక్కరికి అవగాహన పెరుగుతుందని. దాని ద్వారా పవన్ కళ్యాణ్ ఏ ఆశయాలతో పార్టీ పెట్టారో ఆ ఆశయ సాధన లక్ష్యంగా మన ప్రయాణం సాగుతుంది. " అని కార్యకర్తలకు దిశా-నిర్దేశం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయబాబు, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు జనసేన పార్టీ కార్పొరేటర్లు, జిల్లా, నగర కమిటీ సభ్యులు, కొత్తపేట శివాలయం గుడి చైర్మన్ సాయి , వార్డ్ అధ్యక్షులు, వీరమహిళలు, జనసైనికులు , కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆర్.వి.ఆర్‌లో హ్యాకథాన్ 2025 పోస్టర్ ఆవిష్కరణ

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** రైతుల సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అందించాలనే లక్ష్యంతో తమ కళాశాలలో ఆర్.వి.ఆర్ జె.సి.సి.ఈ ఎస్ టి పి ఫౌండేషన్ఆధ్వర్యంలో, కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ ఆధారిత సంస్థల సహకారంతో, డిసెంబర్ 22 మరియు 23, 2025 తేదీలలో “నేషనల్ అగ్రిటెక్ హ్యాకథాన్ 2025” కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ప్రకటించారు. దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన యువత, ఆవిష్కర్తలు తమ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించి, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీయనున్న ఈ హ్యాకథాన్కు ఆతిథ్యమివ్వడం తమ కళాశాలకు గర్వకారణమని వారు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ కళాశాల సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. అలాగే, ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆన్లైన్ రిజిస్ట్రేషన్ వెబ్సైట్ https://rvrjcce.ac.in/rjenest/agritechhackathon.html ను ప్రారంభించారు. దేశవ్యాప్తంగా వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, పశుపోషణ మరియు చిరుధాన్యాల రంగాల్లోని సవాళ్లకు నూతన ఆవిష్కరణలు మరియు సాంకేతిక పరిష్కారాలను కనుగొనడమే ఈ హ్యాకథాన్ ప్రధాన ఉద్దేశమని కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ మరియు ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ హ్యాకథాన్ కార్యక్రమానికి భారత ప్రభుత్వ వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, ICAR, NAARM, aIDEA, IIMR, Nutri Hub, ICRISAT, NABARD, ANGRAU వంటి ప్రముఖ సంస్థలు ప్రధాన భాగస్వామ్య సంస్థలుగా తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలతో ముఖాముఖి కార్యక్రమాలు, నూతన ఆవిష్కరణల ప్రదర్శనలు, స్టార్టప్ పిచింగ్ సెషన్లు జరగనున్నాయని, డిసెంబర్ 23న కిసాన్ దివాస్ సందర్భంగా విజేతలకు రూ. 1 లక్ష వరకు నగదు బహుమతులు మరియు సర్టిఫికెట్లు అతిథుల చేతుల మీదుగా అందించబడనున్నట్లు, అదనంగా, ఎంపికైన స్టార్టప్లకు రూ.10 లక్షల వరకు ఇగ్నిషన్ గ్రాంట్ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డా. ఎమ్.వి.పి. చంద్రశేఖర్ రావు, సి ఈ ఓ డా. ఆర్. హఫీజ్ బాషా, ఇంక్యుబేషన్ మేనేజర్ డా. శోభా, ఇంక్యుబేషన్ అసోసియేట్ డా. ముద్దు అల్లపర్తి, అధ్యాపకులుపాల్గొన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

# ప్రజా ఉద్యమ ర్యాలీ

### - ఈనెల 12న జరిగే ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ - వైయస్సార్సీపీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** 'రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి సర్కారు ప్రైవేటీకరణ చేయాలని చూస్తోంది. పేదలకు మెరుగైన వైద్యం అందకుండా కుట్రలు పన్నుతోంది. చంద్రబాబు సర్కారు తీరుకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం చేపడుతున్నాం. అందులో భాగంగా ఈనెల 12న నిరసన ర్యాలీలు తలపెట్టాం. ప్రజా ఉద్యమంలో అన్ని వర్గాలూ భాగస్వాములు కావాలి' అని నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాక్టర్ గజ్జల భార్గవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులతో కలిసి 'ప్రజా ఉద్యమం' నిరసన ర్యాలీ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గజ్జల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా కంటక పాలన సాగిస్తోందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వైద్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యంతో పాటు పేద విద్యార్థుల వైద్య విద్య కలను సాకారం చేసే దిశగా అడుగులు వేశారన్నారు. రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తే రాష్ట్రంలో అర్థాంతరంగా ఆగిపోయిన మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉన్నా చంద్రబాబుకు పట్టడం లేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తమ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'ప్రజా ఉద్యమం' కోటి సంతకాల సేకరణ విజయవంతంగా కొనసాగుతోందన్నారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ఇందులో భాగస్వాముల వుతున్నారన్నారు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నా కూటమి ప్రభుత్వంలో చలనం లేదన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అవసరమైతే చంద్రబాబు సర్కారుపై మరింత ఒత్తిడి తేవడానికి ఈనెల 12న అన్ని నియోజకవర్గ కేంద్రంలో నిరసన ర్యాలీ చేపడుతున్నామని, ర్యాలీలో వైఎస్సార్ సీపీ శ్రేణులతో పాటు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు., 'ప్రజా ఉద్యమం' ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి ,మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, నకరికల్లు మండల పార్టీ అధ్యక్షులు భవనం రాఘవరెడ్డి ,వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల బాధ్యులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహ బాధితులు కిడ్నీ సమస్యలను తొలి దశలోనే గుర్తించాలి

**-డాక్టర్ బి. వరలక్ష్మీదేవి నెఫ్రాలజిస్ట్**




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మధుమేహం దారిన పడినవారు కిడ్నీలలో వచ్చే అసాధారణ మార్పులను తొలి దశలోనే గుర్తించితే చికిత్స ద్వారా కిడ్నీలను పరిరక్షించుకోవచ్చునని కిడ్నీ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ బి .వరలక్ష్మీదేవి అన్నారు. ఆదివారం స్థానిక 2/1 బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ సమావేశ మందిరంలో ఎస్ హెచ్ ఓ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా మధుమేహ నిరోధక మాసం సందర్భంగా కిడ్నీ వ్యాధులపై నిర్వహించిన" శాస్త్రీయ అవగాహన - ఉచిత వైద్య సిబ్బంది సలహా శిబిరం"లో డాక్టర్ వరలక్ష్మి దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు . సభకు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్,అధ్యక్షులు డాక్టర్ టి సేవకుమార్ అధ్యక్షత వహించారు .డాక్టర్ వరలక్ష్మి దేవి ప్రసంగాన్ని కొనసాగిస్తూ మధుమేహం గల వారిలో రక్తం లోని షుగర్ శాతంలో హెచ్చు,తగ్గులు అత్యధిక స్థాయిలో ఉండటం వల్ల కిడ్నీలలో అనేక మార్పులు వస్తాయన్నారు .తొలిదశలోనే కిడ్నీలు దెబ్బతిన్నాయన్న విషయాన్ని "మైక్రో ఆల్బుమి నురియా "అనే మూత్ర పరీక్ష ద్వారా గుర్తించవచ్చునన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ పరీక్ష చేయించుకోవడం మంచిది అన్నారు .నొప్పిని తగ్గించే మందులతో కొన్నింటిని అసలు వాడకూడద న్నారు. కొన్ని పెయిన్ కిల్లర్స్ మాత్రమే కిడ్నీలపై చాలా తక్కువ చెడుప్రభావాన్ని చూపుతాయన్నారు . అలాంటి పెయిన్ కిల్లర్స్ మాత్రమే వాడాలన్నారు .ఇతర కిడ్నీ వ్యాధుల్లో కన్నా మధుమేహం గల వారిలో చాలా వేగంగా కిడ్నీలు దెబ్బతింటాయి అన్నారు. శరీర అవసరాలకు సరిపడానీరు తీసుకోవడం చాలా మంచిదన్నారు .లేకపోతే కిడ్నీలో రాళ్లు వచ్చే అవకాశాలు పెరుగుతాయి అన్నారు. మాంసాహారం తగ్గించడం మంచిదన్నారు. సభాధ్యక్షులు డాక్టర్ టి .సేవ కుమార్ మాట్లాడుతూ మధుమేహంతో పాటు శరీరనొప్పుల కోసం వైద్యుని సంప్రదించకుండానే విచ్చలవిడిగా వాడుతున్న నొప్పులను తగ్గించే (పెయిన్ కిల్లర్స్ )మందులు కిడ్నీలకు మరింత హాని కలిగిస్తున్నాయన్నారు. అంతేకాక సోషల్ మీడియాలో వస్తున్న వైద్య నిపుణులు కాని వారు చెప్పిన్న వైద్యాలు, చిట్కాలు మరింత ప్రమాదాన్ని కలిగిస్తున్నాయన్నారు. రెండు కిడ్నీలు పూర్తిగా చెడిపోయేదాకా ఆ విషయం మనకు తెలియదని, అందువలనే ముఖ్యంగా మధుమేహ బాధితులు అప్రమత్తతో ఉండాలన్నారు. నిపుణులైన వైద్యుని సలహా లేకుండా ఎలాంటి మందులు వాడకూడదన్నారు. సభలో పాల్గొన్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి .ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ నేడు వైద్యరంగం ఎంతో అభివృద్ధిని సాధించిందని అందువలనే మనిషి జీవితకాలం ఎంతో పెరిగిందన్నారు. ఆరోగ్యవంతమైన జీవితం పొందాలంటే ఆరోగ్య విషయాలపై శాస్త్రీయ అవగాహన పెంచుకొని అనారోగ్య సమస్యలు,మందుల అవసరాన్ని తగ్గించుకోవడం ఎంతో మంచిదన్నారు. కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ మేనేజర్ పి .నిర్మలరాణి ,దంత వైద్య నిపుణులు డాక్టర్ చల్లా చైతన్య ,మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ పావులూరి రమేష్, చావా శివాజీ, మేకలరామారావు, ఎన్.సాంబశివరావు ,టి.వి. సాయిరాం , సాంబిరెడ్డి . తదితరులు పాల్గొన్నారు . సభానంతరం డాక్టర్ బి. వరలక్ష్మి దేవి కిడ్నీ సమస్యల పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. అనంతరం కిడ్నీ సమస్యల బాధితులను పరీక్షించి వైద్య సలహాలు అందజేశారు.



## వైద్య ఉద్యోగుల హక్కుల కోసం రాజీలేని పోరాటం

**ఆరోగ్య విస్తరణ అధికారుల సంఘం జిల్లా సహాయ అధ్యక్షులుగా శిఖా శాంసన్**

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ఆరోగ్య విస్తరణ అధికారుల సంఘం జిల్లా సహాయ అధ్యక్షులుగా క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న శిఖా శాంసన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం సత్తెనపల్లి లో శిఖా శాంసన్ మాట్లాడుతూ డిఎంహెచ్ఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తనను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు . వైద్య శాఖ ఉద్యోగుల హక్కుల కోసం రాజీలేని పోరాటానికి తాను సిద్ధమని ఈ సందర్భంగా శాంసన్ తెలియజేశారు. పీహెచ్సీలలో పనిచేస్తున్న ఆరోగ్య విస్తరణ అధికారుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. క్రోసూరు పిహెచ్సి సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## కార్యకర్తలే నా కుటుంబ సభ్యులు

**- ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన కుటుంబమని, అందులోని కార్యకర్తలంతా తన కుటుంబ సభ్యులని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. తన కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనారోగ్యంతో అంకమ్మనగర్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 24వ వార్డు కన్వీనర్ మామిడి కిషోర్‌ను శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ఆదివారం పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, కార్యకర్తలకు అన్ని విధాలా "అండగా నిలవడమే తమ అజెండా" అని స్పష్టం చేశారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి తమ అధినేత వైయస్ జగన్ ఎలాగైతే కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, తాము ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యులు మండపాటి శేషగిరిరావు, లీగల్ సెల్ రాష్ట్ర నేత పోలూరి వెంకటరెడ్డి, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, సింగు నరసింహారావు, యూనుస్, బాజి, భాగ్యారావు, నర్సిరెడ్డి, రబ్బానీ, నాగూర్, సుభాని, కాశిం, కరీం, ఆలా కిరణ్, రాము, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులైన గిరిజనులకు దుప్పట్లు పంపిణి

**సినీ దర్శకుడు దిలీప్ రాజా**



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఇటీవల సంభవించిన మెంథా తుఫాను నిరాశ్రయులైన గిరిజనుల బ్రతుకులపై పంజా దెబ్బ వేసిందని సినీదర్శకుడు దిలీప్ రాజా ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వివిఎస్ఆర్ కళాశాల ఎదురు కాలవగట్టులపై వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న 50 నిరుపేద యానాదుల కుటుంబాలకు " ఫర్ ది లీస్ట్ ఆఫ్ దేమ్" స్వచ్ఛంద సేవా సంస్థ తరపున దుప్పట్లను ఆదివారం పంపిణి చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో దిలీప్ రాజా గిరిజనులతో మాట్లాడుతూ తుఫానులు వచ్చిన సమయంలో అధికారుల సలహా వినకుండా కొందరు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళకుండా ఉండటం ప్రమాదమని చెప్పారు. అందరు అధికారుల సూచనలను పాటించాలని కోరారు. సురక్షిత ప్రాంతాలకు వెళ్లేసమయంలో తమ వస్తువులను వెంట తీసికెళ్లవలసిందిగా ఆయన యానాదులకు సూచించారు. రోడ్ల ప్రక్కన,కాలువగట్లులపైన,ఊరు చివర బహిరంగ ప్రదేశంలో నివసిస్తున్న యానాదుల కోసం ప్రభుత్వం ప్రత్యేక పాకే జీని విడుదల చేయాల్సిన అవసరం ఉందని దిలీప్‌రాజా అభిప్రాయం వ్యక్తం చేశారు. సంస్థ డైరెక్టర్ రావూరి సురేష్ బాబు మాట్లాడుతూ నిరాశ్రయులకు తమ సంస్థ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమములో అమీర్ చౌదరి, చిన రాయుడు పాల్గొన్నారు.



## నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా చేయాలి

**కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్దేశిత గడువు మేరకు పనులు పూర్తయ్యేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులు సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం కమిషనర్ బుడంపాడు, ఏటుకూరు, పొత్తూరు, నాయుడు పేట తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న సిసి డ్రైన్లు, రోడ్లను నిర్దేశిత ప్రమాణాల మేరకు క్యూరింగ్ చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని సహించబోమని, పనుల్లో నాణ్యత లోపిస్తే బిల్లుల చెల్లింపు చేయబోమన్నారు. అభివృద్ధి పనులను ఫేజ్ ల వారిగా ఎమినిటి కార్యదర్శులు ఎం.బుక్ లో రికార్డ్ చేయాలన్నారు. అభివృద్ధి పనులు పూర్తైన అనంతరం తప్పనిసరిగా సంబందిత కాంట్రాక్టరే నిర్మాణ వ్యర్థాలను తొలగించాలని స్పష్టం చేశారు. ప్రతి అభివృద్ధి పనిని నేరుగా తామే తనిఖీ చేసి, నాణ్యతా ప్రమాణాల మేరకు ఉన్న వాటికే బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటామని, కనుక ప్రతి పనిని నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్దేశిత గడువు మేరకు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. రోడ్లపై ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, డిఈఈ సతీష్ కుమార్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పి.జి.ఆర్.ఎస్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల వివరాలను 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ ఎస్) లోనే కాకుండా అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించవచ్చని చెప్పారు. అర్జీల వివరాలు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, వాటికి సంబంధించిన సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రజలు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# కాకాని శివయ్య సన్నిధిలో భక్తి శ్రద్ధలతో కార్తీకమాస దీపారాధనలు



**పెదకాకాని మేజర్ న్యూస్:** కార్తీకమాసము 3వ ఆదివారము పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద కార్తీక పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు చేసుకున్నారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ లైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యే విధముగా క్యూలైనులు నడిపారు. కార్తీకమాస 3వ ఆదివారము భక్తుల రాకతో ఆలయములో కార్తీకమాస సందడి నెలకొంది. ఆలయ శానిటేషన్ విషయమై ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించారు. శ్రీ స్వామి వారి అన్నప్రసాదము భక్తులు స్వీకరించారు. క్యూలైనులలో భక్తులకు ఉచితముగా పాలు, మజ్జిగ, త్రాగునీరు దేవస్థానము వారు అందించినారు. అన్నప్రసాదమునకు భక్తులు విరివిగా విరాళములు సమర్పించినారు. ఆలయ ప్రాంగణములో భక్తులు పొంగళ్ళను శ్రీ స్వామి వారికి నివేదించుకొన్నారు. ప్రభలతో ఆలయ ప్రాంగణములో మేళతాళములతో ప్రదక్షణలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. కార్తీకమాస సాయం సంధ్య వేళ అర్చకస్వాములు ప్రత్యేక పూజలు అనంతరము కార్తీక ఆకాశ దీపమును ఏర్పాటు చేసినారు. పోలీసు, ఫైర్, వైద్య, పంచాయితీ తదితర శాఖలు సేవలు అందించారు. పోలీసుశాఖ వారు శాంతి భద్రతలను పర్యవేక్షించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆదివారము వివిధ సేవా



రుసుములు, అన్నదాన విరాళములు, ప్రసాద విక్రయము ద్వారా రూ. 8,00,000/-లు ఆదాయము వచ్చినదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. కార్తీకమాస పర్వదినముల నందు పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి క్షేత్రమునకు విచ్చేసి శ్రీ స్వామి వారిని అత్యంత భక్తి శద్ధలతో దర్శించుకొని ఆలయ ప్రాంగణములో కార్తీకమాస దీపారాధనలు చేసుకొని శ్రీస్వామి వారికి అభిషేకములు జరిపించుకొనవలసినదిగా దేవస్థాన ఉపకమీషనరు మరియు కార్యనిర్వహ ణాధికారి గోగినేని లీలాకుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

## భక్తిశ్రద్ధలతో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు





**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలో ఆదివారం కార్తీకమాసం పురస్కరించుకొని వన వనమారాధనలో భాగంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు అనిల్ కుమార్ పాల్గొని భక్తులచే భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసంలో వన సమారాధన శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆ గ్రామంలో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాయి అన్నారు. శివలింగానికి పంచామృత అభిషేకాలు,రుద్రాభిషేకాలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాల తో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కార్తీక ఆదివారం



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలో భక్తులకు కొలువైన కొంగు బంగారం లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయంలో కార్తీక మూడో ఆదివారాన్ని పురస్కరించుకొని స్వామివారిని అమ్మవారిని ప్రత్యేక వస్త్రాలతో పూలతో సుందరంగా అలంకరించారు. ఆలయ పూజారి రామా నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రాత్రికి దేవస్థానం ప్రాంగణంలో భజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు పూజారి తెలిపారు.

# నిరంతర సాధన విజయానికి మూలం

### తోట శరత్ చంద్ర, డైరెక్టర్ శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** విజయం అనేది ప్రతిరోజు సాధనలోనే ఉందని ఎన్ఎంఎంఎస్ శిక్షణా శిబిరంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ పోటీ పరీక్షల నిపుణులు తోట శరత్ చంద్ర తెలిపారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరు ఏసీ కళాశాలలో ఎన్ఎంఎంఎస్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన "నిరంతర సాధన విజయానికి మూలం" అని పేర్కొన్నారు. మొదట ఎంత చిన్న లక్ష్యం అయినా ప్రతిరోజూ దానిని సాధించడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరిగి, అవరోధాలను అధిగమించే శక్తి కలుగుతుందన్నారు. విజయం అనేది ఒక రోజు జరిగేది కాదు..అది ప్రతిరోజూ చేయవలసిన సాధన అని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ చేయగల చిన్న లక్ష్యాన్ని నిర్ణయించుకొని, ఎన్ని కష్టాలు వచ్చినా దాన్ని పూర్తి చేయగల అలవాటు పెంపొందించుకోవాలన్నారు. లక్ష్య సాధనలో ఎదురయ్యే అవమానాలకు కృంగిపోక ధైర్యంగా అడ్డంకులను ఎదుర్కొని విజయం ద్వారా సమాధానం చెప్పాలని విద్యార్థులను ఉత్సాహపరిచారు. చిన్న వయసులోనే పోటీ పరీక్షలకు సిద్ధమవడం భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని విద్యార్థులను ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్నేహితుల నుంచి వచ్చే మంచి సలహాలను ఆచరణలో పెట్టి, విజయపథంలో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో నిద్రాణంగా ఉన్న ప్రతిభను వెలికితీసి అభివృద్ధి చేస్తున్న మానవత సంస్థ సేవలను ఆయన ప్రశంసించారు. మానవత సంస్థ సెక్రటరీ కొరిటెపాటి సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు సంస్థ అందిస్తున్న సౌకర్యాలను, సేవలను సద్వినియోగం చేసుకొని ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ సాధించి కుటుంబానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గేరా ప్రకాష్, బేతపూడి మంగారావు, అబ్దుల్ రెహమాన్, ఆదినారాయణ, అరుణాచలం, మానవత సంస్థ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చావా శివాజీ, కె. పావని, మోకా రాధాకృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలను కాపాడుకుందాం

### - ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** 56 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణంలో ఉన్న బాపట్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలను కాపాడుకోవాలని, పిపిపి విధానంలో 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ వైపుకు తీసుకు వచ్చిన 590 జీవోను వెంటనే ఉపసంహరించు కోవాలని, వైద్య విద్యను, అనుబంధంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేటుపరం చెయ్యాలనే ఆలోచనలకు రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం బాపట్లలోని ఎన్జీవో హోమ్ హాలులో పిపిపి పేరుతో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ జరిగిన సదస్సుకు ప్రముఖ వైద్యులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డా౹౹ ఆలా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ మెడికల్ మాఫియాను ప్రోత్సహిస్తూ 500 ఎకరాలలో నిర్మాణంలో ఉన్న 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను, 10 ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ మెడికల్ మాఫియాకు కట్టబెట్టాలనే కుట్ర జరుగుతుందన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి. రమాదేవి ప్రసంగిస్తూ విద్య, వైద్య రంగాలు సేవా రంగాలుగా ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగాలని కోరారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డా%-% ఎం ఆలా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ కుల, మత రాజకీయాలకు అతీతంగా పిపిపి పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ఒక్కొక్క ప్రైవేట్ మెడికల్ కళాశాల ప్రతి ఏడాది 100 కోట్ల నుండి 150 కోట్ల వరకు వైద్య వ్యాపారంలో సంపాదిస్తుందని, ఇలాంటి కార్పొరేట్ వైద్య సంస్థలకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కట్టబెట్టడం దారుణమన్నారు. 3 లక్షల 29వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో కేవలం 5 వేల కోట్లు ఖర్చు పెడితే 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలో, 10 ప్రభుత్వ ఆసుపత్రులలో వేలాది మందికి వైద్య విద్య, కోట్లాది మందికి నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించగలమని తెలిపారు. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ వైద్య విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగితినే దళిత, గిరిజన, బలహీన వర్గాల, మైనార్టీల జీవితాల్లో మార్పులు కనబడతాయన్నారు. ఈ సదస్సులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంట అంజి బాబు, సిపిఐ కార్యవర్గ సభ్యులు పరుచూరి రాజేంద్ర బాబు, సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి సింగరకొండ, సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, ప్రభుత్వ మెడికల్ కళాశాలల కో కన్వీనర్ డా౹౹ వసుంధర కుర్ర, వి సి కె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. జె. విద్యాసాగర్, సమాజ వాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు, వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ దర్శి విష్ణు శంకర్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా౹౹ తవ్వ సురేష్ తదితరులు ప్రసంగించారు. తొలుత బాపట్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రాంగణాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ బృందం భవన నిర్మాణాన్ని పరిశీలించారు. గత 17 నెలలుగా బాపట్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అదనంగా నిర్మాణం జరగలేదని, ఆదివారం కొంత ఐరన్ ను పిడుగురాళ్ల మెడికల్ కళాశాలకు తరలించినట్లు ప్రతినిధి బృందం గుర్తించింది.








# సేవకు ప్రతిరూపమే కంచి కామకోటి పీఠం

మొదటి పేజీ తరువాయి

అందులో భాగంగానే ఆది శంకరాచార్యులు దేశంలోని నాలుగు ప్రాంతాల్లో నాలుగు పీఠాలను స్థాపించారు. హిందూ ధర్మాన్ని తిరిగి బలమైన శక్తిగా మలిచారు. 1977లో ప్రారంభమైన శంకర కంటి ఆస్పత్రి సామాన్యులకు సైతం నేత్ర చికిత్సలను అందుబాటులోకి తెచ్చింది. త్వరలో జరిగే స్వర్ణోత్సవ కార్యక్రమానికి నేను హాజరవుతాను. 50 ఏళ్ల వ్యవధిలో దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 14 ఐ హాస్పిటల్స్ నిర్మించడం సాధారణ విషయం కాదు. ఇప్పటి వరకు 30 లక్షల మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు, 70 లక్షల మంది చిన్నారులకు కంటి పరీక్షలు చేయడం గొప్ప విషయం. ఈ ఆస్పత్రుల్లో రోజుకి సగటున 750 ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా 2,268 మంది సిబ్బంది పనిచేస్తుంగా 2,576 పడకలు ఉన్నాయి. ఇంత గొప్ప సేవా కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్న శంకర ఆస్పత్రిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. 2003 నుంచి గుంటూరులోని శంకర కంటి ఆస్పత్రి సేవలు అందిస్తోంది. ఈ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇప్పటికే 4 లక్షలకు పైగా ఉచిత కంటి శస్త్రచికిత్సలు, 9 లక్షల మందికి పరీక్షలు నిర్వహించారు. 300 పడకల సామర్థ్యంతో, రోజుకు 2,500 నుంచి 3,000 వరకు రోగులకు సేవలు అందిస్తున్నారు. రెయిన్‌బో ప్రోగ్రామ్ ద్వారా ప్రత్యేకంగా పిల్లల కంటి ఆరోగ్యంపై దృష్టి పెట్టడాన్ని అభినందిస్తున్నాను. శంకర







యొక్క గ్రామీణ సేవా ప్రాజెక్ట్ 'గిఫ్ట్ ఆఫ్ విజన్' కింద ఇప్పటివరకు 32,000కు పైగా కంటి శిబిరాలు నిర్వహించడం వారి సేవా గుణానికి నిదర్శన'మని సీఎం చంద్రబాబు అన్నారు. జగద్గురు శ్రీ ఆది శంకరాచార్య ఆకాంక్షించినట్టు పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. రాష్ట్రంలో అందరు ఆరోగ్యంగా ఉండాలి. ఆరోగ్యాన్ని మించిన సంపద మరొకటి లేదు. ఆరోగ్యం లేకుండా డబ్బు, హోదా, ఆస్తులు, బంగ్లాలు, కార్లు ఉన్నా ఉపయోగం ఏమీ లేదు. అందుకే ప్రజారోగ్య సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నాం. వినూత్నంగా యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తెస్తున్నాం. ప్రతి ఒక్కరికీ రూ. రెండున్నర లక్షల ఆరోగ్య భీమా, ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల వరకు విలువైన వైద్య సేవలు ఈ పాలసీ కింద అందిస్తాం. టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ 'సంజీవని' కేంద్రాలు త్వరలో రాష్ట్రమంతటా ఏర్పాటు చేస్తాం. ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల హెల్త్ రికార్డులు ఆన్ లైన్ లో పెడుతున్నాం. ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌కు ప్రయత్నాలు చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందిస్తున్నాం. ప్రజల ఆరోగ్యం కాపాడదానికి శంకర కంటి ఆస్పత్రి సేవలను స్వాగతిస్తున్నాను. ఇలాంటి ప్రతిష్టాత్మక సంస్థలతో కలిసి పనిచేయడానికి రాష్ట్రం ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పేదలకు సేవ చేసే ఇలాంటి సంస్థలకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఆధ్యాత్మికంగా భక్త జనావళి శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారు. ధర్మం, జ్ఞానం, సేవ మూల సిద్ధాంతాలుగా శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ పీఠాన్ని కొనసాగిస్తున్నారు. సామాజికంగాను పేదలను, ఆపన్నులను ఆదుకునేందుకు కంచి కామకోటి పీఠం విశేషంగా పని చేస్తోంది. సామాన్యులకు సైతం నేత్ర చికిత్సలు అందుబాటులోకి తెచ్చిన శంకర ఐ హాస్పటల్... 1977లో ఈ సేవా ఉద్యమాన్ని ప్రారంభించింది. త్వరలో స్వర్ణోత్సవంలో అడుగుపెడుతోంది. సేవే పరమావధిగా భావించే శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ మార్గదర్శకత్వంలో శంకర ఫౌండేషన్ మరింత ఉజ్వలంగా ఉండాలని కోరుకుంటున్నాను' అని సీఎం అన్నారు. అంతకుముందు ఆస్పత్రిలోని శంకర ఆస్పత్రిలోని పలు విభాగాలను సీఎం చంద్రబాబు సందర్శించి వాటి వివరాలు తెలుసుకున్నారు. శంకర ఐ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న సర్జరీలు, ఐ బ్యాంక్ ద్వారా చేస్తున్న సేవలను ముఖ్యమంత్రికి నిర్వాహకులు వివరించారు. అనంతరం సీఎం చంద్రబాబుకు శాలువా తంజావూరు పెయింటింగ్ ను ఆస్పత్రి నిర్వాహకులు బహూకరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఇతర ఎమ్మెల్యేలు, శంకర ఐ ఫౌండేషన్ ప్రతినిధులు హాజరయ్యారు.

## నేడే వాటర్ షెడ్ మహోత్సవ్ పై
# జాతీయ సదస్సు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

శేఖర్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌తో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన 130 మంది ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ సెక్రెటరీ నిఖిల్ కడే, రాష్ట్ర పంచాయతీ రాజ్ సంచాలకులు మైలవరపు కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ సి.పి.రెడ్డి, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గ్రామీణ అభివృద్ధి శాఖ వాటర్ షెడ్ విభాగం సంచాలకులు వై.వి.కె. షణ్ముఖ కుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి.శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి, తహసిల్దార్ వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12 ,13 తేదీల్లో
# తాగునీటి సరఫరాకు అంతరాయం

మొదటి పేజీ తరువాయి




అధికారులు లీకు మరమ్మతులు నిర్వహించుటకు నిర్ణయించుట జరిగినది. కావున ది.12 బుధవారం ఉదయం 8 గంటల నుండి సంగం జాగర్లమూడి ఫిల్టరేషన్ ప్లాంటు పూర్తిగా నిలుపుదల చేయుచున్నారు. అందువలన ఈనెల 12వ తేదీ బుధవారం సాయంత్రం , 13 గురువారం ఉదయం పట్టణములోని ఈ క్రింది తెలిపిన ప్రాంతముల యందు నగరంలో తూర్పు నియోజకవర్గంలోని పరిధిలోని కొన్ని ప్రాంతాలలో త్రాగు నీటి సరఫరాకు అంతరాయము ఏర్పడును. నగర పాలక సంస్థ పరిధిలో గల నాజ్ సెంటర్, యల్.బి నగర్, బాలాజీ నగర్ రిజర్వాయర్ల పరిధిలోని ప్రాంతములలో ది. 12 న బుధవారం సాయంత్రం 13 గురువారం ఉదయం త్రాగునీటి సరఫరా అంతరాయము ఏర్పడును. కావున నగర ప్రజలు గుంటూరు నగరపాలక సంస్థకు సహకరించి ముందుగా తగిన ఏర్పాట్లు చేసుకొనవలసినదిగా కోరడమైనది.

## శంకర్ కంటి ఆసుపత్రి ప్రాంతంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్:** పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని శంకర్ కంటి ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన నూతన ఆసుపత్రి భవనాల ప్రారంభోత్సవము కార్యక్రమం, ప్రముఖులతో సమావేశ కార్యక్రమాల్లో పాల్గొనడానికి ముఖ్యమంత్రి వచ్చిన సందర్భంగా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తో కలసి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఏర్పాట్లను పరిశీలించి, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, వీవీఐపీ వీఐపీలు, ఇతర ప్రముఖుల ప్రవేశ ద్వారాలు, వాహనాల రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి, ఆయా ప్రదేశాల వద్ద బందోబస్తుగా నియమించిన పోలీస్ అధికారులు, తమ సిబ్బందితో సమన్వయం కలిగి సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే వీవీఐపీ, వీఐపీలు, ఇతర ప్రముఖుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రోటోకాల్ ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, ప్రారంభోత్సవ కార్యక్రమానికి మరియు సమావేశ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్లడానికి వారీ దిశా నిర్దేశం చేయాలని, ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా, సావధానంగా మెలగాలని సూచించారు. వీవీఐపీ, వీఐపీ మరియు ప్రముఖుల వాహనాలకు నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాలలో సదరు వాహనాలు పార్కింగ్ చేసే విధంగా వాహనదారులకు దిశా నిర్దేశం చేస్తూ, సూచిక బోర్డులను ప్రదర్శించాలని, ఎక్కడా ఎటువంటి అంతరాయం జరగకుండా నియమించిన సిబ్బందితో విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు రవికుమార్, ఏ.హనుమంతు, నార్త్ డీఎస్పీ మురళి కృష్ణ, ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాస్, పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు, పెదకాకాని సీఐ నారాయణ స్వామి , ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహమ్మద్‌కు
## రాష్ట్ర ఉర్దూ అకాడమీ "జీవిత సాఫల్య పురస్కారం"

మొదటి పేజీ తరువాయి

దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అవిశ్రాంతంగా నిర్వహిస్తున్నారు. చరిత్ర గ్రంథాల రచన, ప్రచురణను వ్యాపార దృష్టితో కాకుండా సేవా దృష్టితో నిర్వహిస్తున్న నశీర్ తన కుటుంబం, తన సన్నిహితుల ఆర్థిక సహకారంతో ప్రచురించిన గ్రంథాలను ఎంపిక చేసిన వందలాది గ్రంథాలయాలను, చరిత్రకారులకు, జర్నలిస్టులకు తమ వదాన్యుల చిరుగానుకగా అందిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పాఠకుల సౌకర్యార్థం తన గ్రంథాలన్నిటినీ అంతర్జాల మాధ్యమాల ద్వారా అందుబాటులో ఉంచారు. ఈ విధంగా సుమారు మూడు దశాబ్దాలుగా సయ్యద్ నశీర్ అహమ్మద్ అవిశ్రాంతంగా సాగిస్తున్న కృషికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉర్దూ అకాడమీ 2025 ఏడాదికి గాను ఆయనకు ప్రతిష్ఠాత్మక "జీవిత సాఫల్య" పురస్కారం ప్రకటించింది. ఈ పురస్కారం క్రింద 25,000 రూపాయలు నగదు, జ్ఞాపికతో సయ్యద్ నశీర్ అహమ్మద్ ను నవంబరు 11న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేస్తున్న పురస్కారాల ప్రధానోత్వవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తదితర ప్రముఖులు పాల్గొని పురస్కార గ్రహీతలను సత్కరించనున్నారు.

# వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

**గుంటూరు మేజర్ న్యూస్ :** స్టానిక టి జె పి ఎస్ కళాశాల జాతీయ సేవా పథకం, గ్రామ సర్పంచ్ ఆరుదల సాంబశివరావు ఆధ్వర్యంలో చల్లావారిపాలెంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరం లో సిద్దార్థ గ్యాస్ట్రో కేర్ హాస్పిటల్ వారు, అదే విదంగా శ్రీ లక్ష్మి సాయి అప్టికల్స్ ఐ కేర్ క్లినిక్ వారు విచ్చేసి గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. డాక్టర్ సిద్దార్ధ రెడ్డి ఆళ్ల మాట్లాడుతూ మారుతున్న కాలంలో మనం తీసుకునే ఆహారాన్ని బట్టి ఆరోగ్యం, అదే విదంగా అనారోగ్యం ఉంటుందని, జంక్ ఫుడ్, మసాలా ఎక్కువగా ఉన్నటువంటివి, రోడ్డు ప్రక్కన సుచి శుభ్రత లేనివి తీయనుకోవడం వలన అనారోగ్యం త్వరగా వస్తుందని, అంతే కాకుండా నిత్యం వ్యాయామం, యోగ వంటివి చేయడం, ఇంటి ఆహారం తీసుకోవడం వలన ఎటువంటి అనారోగ్యం రాదని చెప్పారు. చక్కని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న టి జె పి ఎస్ కళాశాల జాతీయ సేవా పథకం వారికి అభినందనలు తెలిపారు. లక్ష్మి సాయి ఆప్టికల్ నుండి విచ్చేసిన పి సతీష్ కృష్ణ మాట్లాడుతూ... నేటి యువత ఎక్కువగా సెల్ ఫోన్ చూడటం, ఎక్కువగా సామాజిక మాధ్యమాలలో నెట్ సహాయంతో నిద్ర లేకుండా వినియోగించడం వంటి కారణాల వలన నేత్ర సమస్యలు త్వరగా వస్తాయని,



అలా రాకుండా ఉండాలంటే సోషల్ మీడియాలో ఎక్కువ సేపు ఉండకుండా, ఆహారం లో ఎక్కువ గా ఆకుకూరలు, పండ్లు వంటివి తీసుకోవడం, సూర్యోదయం సమయం లో కొంత సేపు గడపడం వంటివి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్, గ్రామ ప్రజలు, ఎన్ ఎస్ ఎస్ వాలెంటీర్స్ పాల్గొన్నారు. చక్కని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్ ఎస్ ఎస్ వాలెంటీర్స్ కు టిజెపిఎస్ కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం అభినందనలు తెలియచేశారు.

# కార్తీక వన సమారాధన మహోత్సవంలో

## శాసనసభ్యులు యరపతినేని

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** కార్తీక మాసం సందర్భంగా దేవరంపాడు కొండ శ్రీ నేతి వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద వివిధ కుల సంఘలా ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వన సమారాధన వనభోజనాలు మహోత్సవ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. పిడుగురాళ్ల పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన "గౌడ కార్తీక మాస వన సమారాధన (వన భోజనాలు)" మహోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు యరపతినేని, కార్తీక మాసం సందర్భంగా పిడుగురాళ్ల శ్రీ వెంకటేశ్వర సాయి శాలివాహన (కుమ్మర్లు) సంఘం ఆధ్వర్యంలో దేవరంపాడు కొండ నేతి వెంకన్న స్వామి వారి దేవాలయ వద్ద నిర్వహించిన శాలివాహన కార్తీక వన సమారాధన (వన భోజనాలు) మహోత్సవ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని పాల్గొనడం జరిగింది. కార్తీక మాసం సందర్భంగా దేవరంపాడు కొండ శ్రీ నేతి వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద పిడుగురాళ్ల పట్టణ మేర (దర్జీ) సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మేర కార్తీక వన సమారాధన (వన



భోజనాలు)" మహోత్సవ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనటం జరిగింది. కార్తీక మాసం సందర్భంగా పిడుగురాళ్ల రజక సంఘం ఆధ్వర్యంలో దేవరంపాడు కొండ నేతి వెంకన్న స్వామి వారి దేవాలయ వద్ద నిర్వహించిన రజక కార్తీక వన సమారాధన (వన భోజనాలు) మహోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు యరపతినేని పాల్గొనడం జరిగింది. కార్తీక మాసం సందర్భంగా దేవరంపాడు కొండ శ్రీ నేతి వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద పిడుగురాళ్ల పట్టణ మేర (దర్జీ) సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మేర కార్తీక వన సమారాధన (వన భోజనాలు)" మహోత్సవ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనటం జరిగింది.

# సామాన్యులకు అందుబాటులో న్యాయం



**గురజాల మేజర్ న్యూస్ :** సామాన్యులకు అందుబాటులో న్యాయం అన్ని వర్గాలకు సామాజిక ఆర్థిక రాజకీయ సమ న్యాయాన్ని అందించడం కొరకు ఏర్పాటుచేసిన న్యాయ సేవ అధికార చట్టం అమలులోకి వచ్చిన నవంబర్ 9వ రోజున జాతీయ న్యాయ సేవ దినోత్సవం గా జరుపుకుంటున్నామని వై శ్రీనివాసరావు తెలిపారు ఈ సందర్భంగా జడ్జి బాలల చట్టాల ఫోక్సో యాక్ట్ బాల్య వివాహ నిరోధక చట్టం గురజాల మండల న్యాయ సేవాధికార సంస్థ ఆదివారం నాడు మాడుగులలో ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర స్కూల్ నందు జరిగిన న్యాయ అవగాహన సదస్సులో పానల్ లాయర్ షేక్ జానీ భాషా న్యాయ సేవ చట్టం గురించి బార్ అసోసియేషన్ సెక్రటరీ చలమరాజు ఎస్సీ ఎస్టీ చట్టం గురించి తెలియజేశారు గురజాల మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు పదవఅదనపు జిల్లా జడ్జి శ్రీమతి జి ప్రియదర్శిని ఆదేశాల మేరకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉచిత న్యాయ సహాయం, లోక్ అదాలత్ గురించి విద్యార్థులకు అవగాహన కలుగజేశారు ఈ కార్యక్రమంలో స్కూలు టీచర్లు, సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

# సోమవారం డయల్ యువర్ కమిషనర్

## -కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఈ నెల 10వ తేది సోమవారం గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం తెలిపారు.

# శ్రీ కృష్ణుడి ఆలయ పునః నిర్మాణానికి మంత్రి నారా లోకేష్ రూ.5 లక్షల విరాళం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం యాదవపాలెంలో ఉన్న శ్రీకృష్ణుడు ఆలయం పునః నిర్మాణానికి మంత్రి నారా లోకేష్ విరాళం అందించారు. ఆదివారం మంత్రి నారా లోకేష్ పంపించిన రూ. 5 లక్షల విరాళాన్ని స్థానిక నాయకులు కమిటీ సభ్యులకు అందజేశారు. దేవస్థానం ఆలయం పునః నిర్మాణానికి సహకరించిన మంత్రి నారా లోకేష్ కు యర్రబాలెం గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా, మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాస్, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, శ్రీకృష్ణుడు యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడు మంత్రి నారా లోకేష్‌కు ఉండాలని కోరారు. భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మిక శక్తిని అందించేందుకు మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఆలయంకు విరాళం ఇవ్వడం జరిగిందన్నారు. శ్రీ కృష్ణుడు ఆలయం పున:నిర్మాణంలో ప్రజలు, భక్తులు తమ వంతు సహాయ సహకారాలు అందించి ఆలయ నిర్మాణంలో పాత్రులు కావాలని కోరారు. శ్రీకృష్ణుడి ఆలయం పునః నిర్మాణానికి శ్రీకారం చుట్టిన కమిటీ సభ్యులందరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరావతి జేఏసీ నాయకులు, టీడీపీ సీనియర్ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చావలి ఉల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం అంకరావు, ఆకుల పానకాల రావు, గడదాసు రంగారావు, ఆర్థల పిచ్చయ్య, కర్నాటి సత్యనారాయణ, తోట శ్రీను, తోట సురేష్, మిర్యాల సత్యనారాయణ, యలమంచిలి పద్మజ, అప్పల శాంతి, దానబోయిన శివశంకరరావు, రుద్రు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ సామ్రాజ్యంకు నివాళి



**చినపలకలూరు (గుంటూరు రూరల్), మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండలం, చినప లకలూరు గ్రామ మాజీ సర్పంచ్ బందలపాటి సామ్రాజ్యం (68) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని మాజీ హెూం శాఖ మాత్యులు సుచరిత, వైసిపి పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు మేకతోటి దయాసాగర్ దంపతులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అలాగే ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ బలసాని కిరణ్ కుమార్ భౌతికకాయంకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సామ్రాజ్యం కుమారుడు ఇంద్రను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంత్యక్రియల్లో పలువురు నేతలతో పాటు చిన్న పలకలూరు, పెద్దపలకలూరు, తురకపాలెం, మల్లవరం తదితర గ్రామాలతో పాటు రూరల్ మండలం, గుంటూరు నగరం ప్రాంతాలకు చెందిన నేతలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నీలకంఠేశ్వర స్వామి వారి సన్నిధిలో చెట్టినాడు ఫ్యాక్టరీ యాజమాన్యం స్వాములందరికి సద్ది కార్యక్రమం



**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల మండలంలోని గోగులపాడు గ్రామంలో ఉన్నటువంటి నీలకంఠేశ్వర స్వామి సన్నిధిలో చిట్టినాడు యాజమాన్యం స్వాములందరికీ సద్ది కార్యక్రమం ఆదివారం నీలకంఠేశ్వర స్వామి ఆలయం లో నిర్వహించారు ఈ కార్యక్రమం లో సుమారుగా 500 మంది స్వాములకు సద్ది కార్యక్రమం నిర్వహించారు. ప్రతినిత్యం స్వాములందరికీ సద్ది కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# ఘనంగా పురగిరి క్షత్రియ కార్తీక వన సమారాధన



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని గ్రామ పురగిరి క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో గ్రామంలోని కళ్యాణ మండపం లో కార్తీక వన సమారాధన మహోత్సవ వనభోజన కార్యక్రమం నుఘనంగా నిర్వహించారు. కార్తీక వన సమారాధన సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి శివనామ స్మరణతో మహిళలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలకు మహిళలకు మ్యూజికల్, లెమన్ స్పూన్ ఆటలు పోటీలు నిర్వహించారు. పోటీల్లో పిల్లలు, మహిళలు ఉల్లాసంగా ఉత్సాహ భరితంగా పాల్గొన్నారు. విద్యార్థులు పాటలు ఆలపించారు, నందివెలుగు శ్రీ లక్ష్మి కూచిపూడి నృత్య పాఠశాల ఆధ్వర్యంలో సాంప్రదాయ నృత్యం, సాంస్కృత కార్యక్రమాలు, శివతాండవం పలువురిని అలరించాయి. ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు. ఆట కార్తీక వన సమారాధన ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఎల్.లోకం పూర్ణచంద్రరావు, బి.కృష్ణారావు, ఆర్.శ్రీనివాసరావు, జి.వెంకమ్మ, ఎం.రజిని, ఎం.సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కార్తిక ఆదివారం



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలో భక్తులకు కొలువైన కొంగు బంగారం లక్ష్మి నరసింహ స్వామి వారి దేవాలయంలో కార్తీక మూడో ఆదివారాన్ని పురస్కరించుకొని స్వామివారిని అమ్మవారిని ప్రత్యేక వస్త్రాలతో పూలతో సుందరంగా అలంకరించారు. ఆలయ పూజారి రామా నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రాత్రికి దేవస్థానం ప్రాంగణంలో భజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు పూజారి తెలిపారు.

# దుగ్గిరాల గ్రామ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని గ్రామ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శివాలయంలో వన సమారాధన కార్యక్రమంను నిర్వహించారు. అర్చకులు మల్లంపల్లి రామలింగం సత్యనారాయణ వ్రతాన్ని వేదమంత్రాలు నడుమ, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. తెనాలి అన్నమాచార్య సంకీర్తనలు చేశారు. బ్రాహ్మణ మహిళలు పెద్దలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఐక్యతకు ప్రతీక వనసమారాధన

## - మాల మహానాడు



**మాచర్ల మేజర్ న్యూస్ :** విజయపురిసౌత్, జాతి ఐక్యతకు ప్రతీక వన సమారాధనని మాల మహానాడు మాచర్ల నియోజకవర్గ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు చింతమళ్ళ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం అనుపులో మాలల వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వన సమారాధనకు మాచర్ల, విజయపురిసౌత్ కు చెందిన పలువురు మాల సంఘీయులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక ఓట్ బ్యాంకు కలిగిన మాలలు ఎస్సీ వర్గీకరణ వల్ల తీవ్రంగా నష్టపోయారన్నారు. నియోజకవర్గ పరిధిలోని మాలలందరూ ఒకే త్రాటి పైకి రావాలన్నారు. తధానంతరం స్థానిక మాల మహానాడు అధ్యక్షులు చింతమళ్ళ యాకోబు, రవికుమార్, నారాయణ, పట్టణ అధ్యక్షులు దొడ్డ చందులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి విజయ్, వైస్ ప్రెసిడెంట్ చింతమళ్ల చెన్నకేశవరావు, జూపల్లి శ్రీను,వేముల కొండ, రుద్రపాటి ధనుంజయ్, గొర్రెముచ్చు ఆంజనేయులు, దార్ల రంజిత్,కలుకూరి నాగేంద్రబాబు, దార్ల వేణు, అశోక్ పలువురు మాల సంఘీయులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ వర్ధంతి



**మాచర్ల మేజర్ న్యూస్ :** ధైర్యం పట్టుదల ఆత్మవిశ్వాసం కలిగినటు వంటి వ్యక్తి ఈ దేశ మాజీ రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ అని పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు. ఆదివారం మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని పార్క్ సెంటర్ నందుగల రజక వృత్తిదారుల సంఘ కార్యాలయం నందు దేశా మాజీ రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ 20 వర్ధంతి కార్యక్రమాన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటిగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు తెలియజేశారు. అనంతరంప్రసాద్ మాట్లాడుతూ కె.ఆర్ నారాయణన్ కేరళలోని ఉఝుపూర్ అనే గ్రామంలో ఒక దళిత కుటుంబంలో జన్మించి పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగినటువంటి గొప్ప మహానుభావుడు అని ఈ దేశానికి 10 వ మాజీ రాష్ట్రపతిగా పనిచేయడం జరిగిందని. ఆయన ఈ దేశంలో మొట్ట మొదటి దళిత రాష్ట్రపతి అని సమాజంలోని కులాల సామాజిక వివక్షను వ్యతిరేకించిన వ్యక్తి కె.ఆర్.నారాయణన్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు మాట్లాడుతూ కె.ఆర్.నారాయణన్ వర్ధంతి కార్యక్రమాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయనను యువత స్ఫూర్తిగా తీసుకొని సమసమాజ స్థాపన కృషి చేయాలి అన్నారు. రజక వృత్తిదారుల సంఘం మాచర్ల నియోజకవర్గ కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ కె.ఆర్.నారాయణన్ వర్ధంతి కార్యక్రమాన్ని జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం మాచర్ల టౌన్ ఉపాధ్యక్షులు డి.శంకర్రావు, రజక వృత్తిదారుల సంఘం మాచర్ల టౌన్ అధ్యక్షులు కల్లూరి అశోక్, చల్లంచర్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. దేశానికి 10వ రాష్ట్రపతిగా పనిచేసి ప్రజల మన్ననలు పొందినటువంటి మహానుభావుడు కేఆర్ నారాయణ అనే ఆయన 1921 ఫిబ్రవరి 4న కేరళలోని విఝూరుపూర్ గ్రామంలో జన్మించి చిన్ననాటి నుండి పట్టుదలతో చదువుకొని లండన్లో స్కూల్లో ఎకనామిక్స్ రాజకీయ శాస్త్రాన్ని అధ్యయం చేసినటువంటి వ్యక్తి నారాయణ అని పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ బిజినెస్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుమ్ముడు ప్రసాద్ అన్నారు.

# నేడు శ్రీ బుగ్గమలేశ్వరస్వామి దేవాలయం కు ఎంఎల్ఏ రాక

**మాచవరం, మేజర్ న్యూస్ :** మండలం మోర్జంపాడు లోని వేంచేసియున్న శ్రీ బుగ్గ మల్లేశ్వరస్వామి దేవాలయం కు గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యర పతినేని శ్రీనివాసరావు సోమవారం ఉదయం ఏడు గంటలకు రానున్నట్లు టిడిపి మండల కన్వీనర్ బడిగుం చల వెంకటేశ్వర్లు తెలిపారు. కార్తీక సోమవా రం ను పురస్కరించుకొని గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతి నేని శ్రీనివాసరావు శ్రీ బుగ్గమలేశ్వర స్వామి దేవాలయం లో జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమం లో ఆయన ప్రత్యేకంగా పాల్గొంటారని, ఆయన వెంట నాయకు లు, కార్యకర్తలు హాజరు కానున్నారు అని మండల కన్వీనర్ బడిగించల వెంక టేశ్వర్లు తెలిపారు.

# ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ఏఐఎంఎస్ మంగళగిరి సంయుక్తంగా నిర్వహించిన స్ట్రోక్ సింపోజియం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఐ ఎస్ ఏ), ఏఐఎంఎస్ మంగళగిరి న్యూరాలజీ విభాగం సంయుక్తంగా స్ట్రోక్ అకాడమీ సింపోసియంను నవంబర్ 9న మంగళగిరి ఎయిమ్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పక్షవాతం పై అవగాహ న, మరియు సకాలంలో స్పందన పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 18 లక్షల మంది పక్షవాత బారిన పడుతున్నా రు. అధిక రక్తపోటు, మధుమేహం, ఒత్తిడి, ధూమపానం, అధిక బరువు వంటి కారణాలతో యువతలో కూడా కేసులు పెరుగుతున్నాయి. ప్రజల్లో అవగాహన లోపం, ఆలస్యమైన వైద్యం కారణంగా ప్రాణనష్టం అధికమవుతోంది.

**బి పాస్ట్ అనే సంక్షిప్త పద్ధతి ద్వారా పక్షవాతం ను తక్షణం గుర్తించవచ్చు :**

| | |
|---|---|
| బి - బ్యాలెన్స్ | : ఆకస్మికంగా సమతుల్యత కోల్పోవడం |
| ఈ- ఐస్ | : చూపు మందగించడం |
| ఎఫ్- ఫేస్ | : ముఖం ఒకవైపు వంకర పోవటం |
| ఎ - ఏ ఆర్ యం | : చేయి లేదా కాలు బలహీనత లేదా మొద్దుబారడం |
| ఎస్ - స్పీచ్ | : మాటలలో తడబడడం లేదా మాట్లాడలేకపోవడం |
| టీబి టైమ్ | : వెంటనే సమీప స్ట్రోక్ రెడీ హాస్పిటల్ కు వెళ్ళాలి |

### సింపోజియం ముఖ్యాంశాలు

కార్యక్రమాన్ని ముఖ్య అతిథి, ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ పి.విజయ తో పాటు, గౌరవ అతిథులుగా ప్రొ. సుశీల్ శర్మ (డీన్ - ఎగ్జామినేషన్), ప్రొ. దీప్తి (డీన్ - స్టూడెంట్ వెల్ఫేర్), కల్నల్ శశికాంత్ తుమ్మ (డెప్యూటీ డైరెక్టర్ - అడ్మినిస్ట్రేషన్), డా. ముత్తు వెంకటాచలం (చీఫ్ నర్సింగ్ ఆఫీసర్) ప్రారంభించారు. సదస్సులో ఐ ఎస్ ఏ సెక్రటరీ, డా.అరవింద్ శర్మ, డా.అలెక్స్ రిబెల్లో, డా.టి.అశోక్ వర్ధన్ రెడ్డి, డా.వివేక్ లంక, డా.సుధీర్ చక్రవర్తి, మేజర్ జనరల్ డా.ఎస్.కుమారవేలు, డా. R.రాజశేఖర్, డా.రౌనక్ కుమార్ వంటి నిపుణులు పాల్గొని వివిధ అంశాల పై ప్రసంగించారు. డా.పి.విజయ గారు మాట్లాడుతూ "పక్షవాతం ఎప్పుడైనా, ఎవరికి అయినా వస్తుంది. సుమారు 20-30 మంది 50 సంవత్సరాల లోపే పక్షవాతానికి గురవుతున్నారు. పక్షవాతం మొదలైన 4.30 గం (గోల్డెన్ అవర్) లోపల ఆసుపత్రికి చేరుకోవడం ద్వారా మెదడును రక్షించవచ్చు మరియు దీర్ఘకాలిక వైకల్యాన్ని నిరోధించవచ్చని "అని ఆమె పేర్కొన్నారు. 60 సంవత్సరాల వయసు తర్వాత ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.అలెక్స్ రిబెల్లో "పక్షవాత రోగుల్లో కోలుకోవడానికి నిరంతర మద్దతు అవసరమని గుంటూరు ప్రజలు తమ మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమం లో వైద్యులు, ఎమర్జెన్సీ మెడిసిన్ నిపుణులు, ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు, న్యూరాలజీ మరియు జనరల్ మెడిసిన్ రెసిడెంట్లు తదితరులు కలిపి 300 మందికి పైగా పాల్గొన్నారు. ఈ సింపోజియం పాటు పక్షవాత నివారణపై ప్రజా అవగాహన కార్యక్రమం **"చెక్ బిపి - స్టాప్ స్ట్రోక్"** కాంపెయిన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 18 సంవత్సరాలు పై బడి న ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా రక్తపోటును చెక్ చేయడం మరియు దాని ని సమయానికి నియంత్రణలో ఉంచడం ఎంత ముఖ్యమో నిపుణులు వివరించారు.

# సీనియర్ సాఫ్ట్ బాల్ విజేతగా గుంటూరు జట్టు

## ద్వితీయ స్థానంలో విజయనగరం, తృతీయ స్థానంలో అనంతపురం




**క్రీడా స్ఫూర్తి భవిష్యత్తులో చాలా కీలకం, జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు**





**గురజాల మేజర్ న్యూస్ :** 12వ రాష్ట్ర సీనియర్ అంతర్ జిల్లాల సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ 2025 గత రెండు రోజులుగా ధూళిపాల నందు గల లయోలా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ నందు జరగగా బహుమతి ప్రధానోత్సవ సభకు ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జగ్గారావు విచ్చేసినారు. ఈ సభకు గుంటూరు జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వంశీకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ ఛాంపియన్షిప్ లో మొదటి ప్లేస్ గుంటూరు టీం, రెండో స్థానాన్ని విజయనగరం టీం, మూడో స్థానాన్ని అనంతపురం టీంలు కైవసం చేసుకున్నాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి జగ్గారావు మాట్లాడుతూ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి క్రీడలతో పాటు చదువు యొక్క ఆవశ్యాన్ని కూడా క్రీడాకారులకు వివరించి, మొన్న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీలో స్పోర్ట్స్ కోటాలోని 415 పోస్టుల్లో 49 పోస్టులు సాఫ్ట్ బాల్ ప్లేయర్స్ కే దక్కటం చాలా అభినందనీయమని క్రీడాకారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సాఫ్ట్బాల్ అసోసియేష న్ సెక్రటరీ రమణ, స్కాలర్స్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కొత్త సత్యం, లయోలా కాలేజ్ అడ్మిషన్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు, సాఫ్ట్బాల్ గుం టూరు జిల్లా అసోసియేషన్ సెక్రెటరీ సామంత్ రెడ్డి, ట్రెజరర్ జనార్దన్ యాదవ్ ఆవుల మరియు నరసింహారెడ్డి, అన్ని జిల్లాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం బలోపేతంతో ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధి సాధ్యం



**-రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి నియోజకవర్గ గౌడ సంఘం కార్తిక వన సమారాధనలు గౌడ సంఘ ఐక్యతకు,సభ్యుల మధ్య స్నేహపూరిత వాతావరణం పెరగడానికి, సంఘ పటిష్టతకు ఎంతగానో ఉపయోగపడతా యని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి అన్నారు. ఆదివారం మంగళగిరి - తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఇప్పటం మామిడి తోటలో మంగళగిరి నియోజకవర్గ కార్తీక గౌడ వనసమారాధన మహొత్సవం ఆర్గనైజింగ్ కన్వీనర్ డాక్టర్ పలగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ముందుగా సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి గౌడ సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ కార్తిక వన సమారాధన సందర్భంగా గౌడ కుటుంబీకులు అందరూ కలిసి వన సమారాధన జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఆత్మీయులందరూ ఒకచోట చేరడం వలన సంబంధాలు బాంధవ్యా లు పెరుగుతాయని అన్నారు. ఆర్గనైజింగ్ కన్వీనర్ డాక్టర్ పలగాని శ్రీనివాసరా వు మాట్లాడుతూ గౌడ కార్తీక వన సమారాధన సంఘ ఐక్యతకు సభ్యుల మధ్య స్నేహపూరిత వాతావరణం పెరగడానికి సంఘ ప్రతిష్టతకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.గౌడ కుటుంబ సభ్యులు వారి చదువుల విషయం వెనుకబడిన పిల్లలకు ఆర్థిక సహకారం అందించటంతో పాటు గౌడ కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఐదు మంది పేద విద్యార్థులకు పదివేల చొప్పున 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. వివిధ ఆటపాటలలో పాల్గొని విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేకా శేషగిరి, కౌండిన్య ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఈ.వి.నారాయణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు వాకా రామ్ గోపాల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంఘం గౌరవ సలహాదారు జోగి నాగేశ్వరరావు, కంచర్ల కాశయ్య, లచ్చి తులసి దాసు, వాకా మాధవరావు, కంచర్ల రాజేష్, జూపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష దీపోత్సవం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** కార్తీకమాస పౌర్ణమి పర్వదిన సందర్భంగా ఆదివారం సాయంత్రం మంగళగిరి -తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఇప్పటంలో శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ ట్రస్టీ గాజుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు శంకర్ శెట్టి రమేష్, మున్నంగి వివేకానంద రెడ్డి, విప్పల రామిరెడ్డి, గాజల నగేష్ బాబు, వీరంకి శివయ్య, ఆలయ అర్చకులు బాజీకృష్ణ అప్పారావు శర్మ, వడ్లమూడి శివ ప్రసాద్ శర్మ, అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.



# కార్తీక "కుల" సమారాధనలు

- రాజకీయ వేదికలుగా మారుతున్న ఆరాధనలు
- మాయమవుతున్న సామాజిక ఐక్యత, ఆధ్యాత్మిక చింతనలు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పూర్వం కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ప్రకృతితో మమేకమై కులమత భేదాలు లేకుండా సామూహిక, సహపంక్తి భోజనాలు చేసే వారని పురాణాలు చెబుతున్నాయి. దీనివల్ల చక్కటి ఆరోగ్యం, కులాల మధ్య ఐకమత్యం మెరుగుపడేదని ప్రధాన ఉద్దేశం. వన సమారాధనలో ఆధ్యాత్మిక చింతనతో పాటు శీతాకాలంలో ఉసిరిలో ఉండే సి విటమిన్ యొక్క ప్రాసత్యంను, వృక్షాల ప్రాముఖ్యతను, సంఘటితం, సంతోషం మిళితమై ఉంటాయి. ఇప్పుడు ఈ సామాజిక ఐక్యత, స్పృహ స్థానంలో.. కార్తీక వన సమారాధనలు రాను రాను కుల వన సమాధారాధనగా మారిపోయాయని పలువురు అంటున్నారు. దీంతో వన సమారాధనల అసలు లక్ష్యం మరుగున పడుతుంది.

**కుల వన సమారాధనలు ఇలా..**



కార్తీక వన సమారాధనలు రాను రాను కుల వన సమాధారాధనగా మారిపోయాయి. కార్తీక వన సమారాధన కాస్త కులవన సమారాధనగా మారి పోవడంతో కులాల మధ్య ఐకమత్యం లోపించి కులాలు, వర్గాలుగా విడిపోయాయని అంటున్నారు. దీనివల్ల దైనందిన జీవితంలో వ్యాపారాల్లో స్వకులస్తులకే మద్దతు పలికే దుస్థితి ఏర్పడిందని, ఇతర కులాలకు కొన్ని కులాలు దూరమయ్యే పరిస్థితి ఉందని అంటున్నారు. దళిత, బడుగు తప్ప మిగిలిన పై వర్గాలు ప్రతి ఏడాది క్రమం తప్పకుండా కుల సమారాధనలు నిర్వహించుకుంటున్నారు. ఇందులో కులం ప్రాతిపదికన పార్టీలకతీతంగా పాల్గొనటం విశేషమే.

**రాజకీయ వేదికలుగా మారిన వైనం..**

ఎన్నికల సమయం దగ్గర పడితే.. ఈ కులాల వన సమారాధన కార్యక్రమాలను నాయకులు రాజకీయ లబ్ధి కోసం వేదికలుగా మార్చుకుంటున్నారు. దీంతో రాజకీయ నాయకులు అన్ని కులాల వన సమారాధన కార్యక్రమాలకు హాజరై ఆయా కులాలకు అది చేస్తాం, ఇది చేస్తామంటూ హామీలు ఇచ్చేస్తున్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, ఎదగాలని పిలుపునిస్తున్నారు. దీంతో కార్తీక వనమారాధన కాస్త, కులవన సమారాధనగా మారి మరింత పటిష్టంగా మారుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే సామాజిక ఐకమత్యం విచ్ఛిన్నమై ప్రమాదకర పరిస్థితులు వస్తున్నాయని పలువురు అంటున్నారు. ఇకనైనా తెలుసుకుని ఈ కులాల వన సమారాధన నుంచి బయటపడి పూర్వకాలంలో ఉండే కార్తీక వన సమారాధన పరిస్థితి రావాలని, అప్పుడే సామాజిక ఐకమత్యం చేకూరుతుందని, ఉమ్మడి సంఘజీవనం మెరుగుపడుతుందని పలువురు పేర్కొంటున్నారు.



## మాస్ సంస్థలోకి 30 మంది చేరిక

### విద్యుత్ షాక్ తో చేయి కోల్పోయిన బాలుడికి రూ.10 వేలు ఆర్థికసాయం



**తెనాలి, మేజర్ న్యూస్ :** దళితవర్గాల అభ్యున్నతితో పాటు బిసి, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి బాసటగా నిలుస్తామని మాదిగ అభివృద్ధి సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సుద్ధపల్లి నాగరాజు అన్నారు. స్థానిక మహాత్మాగాంధీ మున్సిపల్ కాంప్లెక్స్ లోని మాస్ కార్యాలయంలో ఆదివారం 30 మంది సభ్యులు సంస్థలో చేరారు. ఈ సందర్భంగా నూతన సబ్యులకు దుశ్శాలువ కప్పి ఆహ్వానించారు. అనంతరం విద్యుత్ షాక్ తో చేయి కోల్పోయిన పట్టణానికి చెందిన 3వ తరగతి విద్యార్థి బాలబొమ్ము మహేష్ యాదవ్ కు మాస్ ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సుద్దపల్లి నాగరాజు మాట్లాడుతూ మాస్ సంస్థలో 30 చేరడం సంతోషంగా ఉందని, ఎస్సీ,ఎస్టీలతో పాటు బీసీ వర్గాలకు బాసటగా నిలుస్తామని స్పష్టం చేశారు. విద్యుత్ షాక్ వల్ల చెయ్యి కోల్పోయిన మహేష్ యాదవ్ కు దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని అన్నారు. యంగ్ జనరేషన్ టీమ్ చైర్మన్ షేక్ సాధిక్ మాట్లాడుతూ నేటి నుంచి మాస్ సంస్థతో కలసి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు. మాస్ రాష్ట్ర అధ్యక్షులు కూచిపూడి మోహన్ మాదిగ మాట్లాడుతూ మాస్ చేసే సేవ కార్యక్రమాలకు తోడ్పాటు నివ్వడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొక్కిలిగడ్డ సునీల్, మాస్ ప్రోగ్రామ్ కన్వీనర్ కోట్ల దిలీప్, మాస్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఉన్నం భూషణం, మాస్ జిల్లా అధ్యక్షులు లింగాల రమేష్, మాస్ నియోజకవర్గ అధ్యక్షులు రావూరి సతీష్, గంగవరపు పెద్ద వెంకటేశ్వర్లు, కందుల నాగబాబు, పెండ్యాల నాగబాబు, లింగాల ఎల్లయ్య,కొండూరు నాగరాజు, కుంచాల తిరుపతిరావు,కందుల ఆనంద్,వడ్లమూడి చిట్టిబాబు, కోనంకి రాజ్ కుమార్,కోట నాగార్జున, కొత్తపల్లి నాగరాజు, తాతపూడి శ్రీధర్, ఉన్నం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడిషీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్



**తెనాలి, మేజర్ న్యూస్ :** రౌడీషీటర్లకు త్రీ టౌన్ సీఐ సాంబశివరావు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుమారు 35 మందికుపైగా రౌడీషీటర్లను స్టేషన్ కు పిలిపించి పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. రౌడీషీటర్లపై తప్పని సరిగా నిఘా ఉంటుందని సత్ప్రవర్తనతో మసులుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎత్తి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. సమస్యలేమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కౌన్సిలింగ్ కు రాని రెడీషీటర్ల ఇళ్లకు వెళ్లి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## పిడుగురాళ్ల పట్టణ గౌడ కుల 17వ కార్తీక వన సమారాధన కార్యక్రమం లో పాల్గొన్న కందుల శ్రీకాంత్ గౌడ్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఆదివారం పిడుగురాళ్ల పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో దేవరంపాడు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలోని పార్కులో ఏర్పాటు చేసుకున్న కార్తీక వన సమారాధన కార్యక్రమానికి గౌడ సంఘీయులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాలదయించిన స్వాములందరూ హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మాల ధరించిన స్వాములందరికీ ప్రత్యేకమైన సద్ది ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యామా మురళి అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కందుల శ్రీకాంత్ గౌడ్ ని వేదిక మీద ఆహ్వానించి గౌరవించడం జరిగింది. అనంతరం కందుల శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ పవిత్ర సమారాధనకు విచ్చేసినటువంటి నా గౌడ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ సంవత్సరంలో ఒకసారి మాత్రమే జరిగే ఈ వన సమారాధన మహోత్సవంలో మనమందరం కలిసి జరుపుకోవడం సంతోషకరంగా ఉందని రానున్న రోజుల్లో ఇంకా వైభవంగా జరుపుకోవాలని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా గౌడ్ సంఘ నాయకులు, పెద్దలు, గౌడ సభ్యులు, పాల్గొన్నారు.

## పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్ లో యోగాసనాలు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్ లో జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమాలు నిర్వహించారు పోలీసులు. యోగాసనాలు చేసిన స్టేషన్ సీఐ వెంకట్రావు, యస్ ఐ శివ నాగరాజు, రూరల్ యస్ ఐ మోహన్, పోలీస్ సిబ్బంది. ఈ సందర్భంగా సీ ఐ వెంకట్రావు మాట్లాడుతూ.. యోగాసనాలు చేయడం అనేది మానసిక శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, ఒత్తిడిని తగ్గించడానికి ఒక ముఖ్యమైన అడుగు అన్నారు. పోలీస్ సిబ్బంది కి ఒత్తిడిని తగ్గించడంలో మనసు ప్రశాంతంగా ఉంచటంలో యోగా ఎంతగానో దోహదపడుతుందనీ అన్నారు. ముఖ్యంగా సూర్య నమస్కారాలు వంటివి వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కోవడంలో సహాయపడతాయి అన్నారు. యోగాలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగివున్నాయి అన్నారు. యోగా ఒత్తిడిని తగ్గించి, మానసిక స్పష్టతను పెంచుతుందన్నారు. కొన్ని పోలీస్ స్టేషన్ లో తమ సిబ్బంది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సెషన్ లోనే యోగ నిర్వహిస్తున్నాయి అన్నారు. యోగాసనాలు పోలీస్ సిబ్బంది నుండి పై అధికారుల వరకు ఒత్తిడిని ఎదుర్కోవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి సహాయపడతాయి, ముఖ్యంగా విధుల్లో ఉన్నప్పుడు లేదా పని తర్వాత మానసిక ప్రశాంతత దొరుకుతుంది అన్నారు.

## అత్యంత వైభవంగా సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** గోరంట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వా మి సామూహిక వ్రతాలు అత్యంత వైభవంగా ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కంచర్ల ఆంజనేయులు మాట్లాడుతూ గుంటూరు గోరంట్ల గ్రామంలో అతి పెద్ద దేవాలయంగా పేరు పొందినటువంటి దేవాలయంలో సుమారు 700కు పైగా దంపతులు సామూహిక సత్యనారాయ ణ స్వామి వ్రతాలను నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే సత్యదేవుడుగా పేరుపొందిన సత్యనారాయణ స్వామి వ్రతాలు ప్రతి సంవత్సరం గోరంట్ల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత ఏడాది నుంచి అత్యంత వైభవంగా కార్తీకమాసం నందు నిర్వహిస్తున్నారని, వ్రతం అనంతరం వేద పండితుల ఆశీర్వచనం చాలా ఆనందకరంగా ఉందని భక్తులు తెలిపినట్లు పేర్కొన్నారు.. సత్యనారాయణ స్వామి ప్రసాదము అలాగే అన్నవరం సత్యనారాయణ స్వామి ప్రసాదమును అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంత మంది భక్తులు వచ్చినా ఈ ఆలయంలో జరిగే ప్రతి ఒక్క కార్యక్రమంలో ఎటువంటి లోటు రాకుండా భక్తులందరికీ అన్ని సదుపాయాలు చేయటంలో ఈ ఆలయ కమిటీ వారు ముందుంటారని భక్తులకు తెలియజేయడం జరిగింది తెలిపారు. అలాగే కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమం లో భాగంగా భక్తులకు పంచామృతం తీర్థంలో ఆవు జున్నును అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యురాలు గోలి ధనలక్ష్మి మాట్లాడుతూ సత్య నారాయణ స్వామి వారి పంచలోహ రూపు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని భక్తులు తెలిపారని ఆమె పేర్కొన్నారు. ఈ దేవాలయంలో ప్రతి ఒక్క పండుగను ఎంతో వైభవంగా విశిష్టతగా నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం స్వామివారికి, భక్తులకు కనువిం దుగా కూచిపూడి భరతనాట్యం ప్రదర్శన నిర్వహించినట్లు ధనలక్ష్మి పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎర్రం శెట్టి వేణుగోపాల్, సెక్రెటరీ శివన్నారాయణ, ఈసీ మెంబర్ సతీష్ చెక్కా శివప్రసాద్, వంశీకృష్ణ, కాకి బ్రహ్మేశ్వర రావు, ఆలయ ఆడపడుచులు రాజకుమారి, శాంతి, అరుణ, రత్న, రమాదేవి, నాగలక్ష్మి తదితరులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.



## రైలు క్రిందపడి వ్యక్తి ఆత్మహత్య



**తెనాలి, మేజర్ న్యూస్ :** రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడాన ఘటన తెనాలిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. సుమారు 35 ఏళ్ల వ్యక్తి తెనాలి నుండి చుండూరు వెళ్లే రైలు మార్గంలో కొత్తగా ఏర్పాటు చేసిన మూడో లైనులో పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మతుడు కాఫీ రంగు చొక్కా, నీలం రంగు ఈన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. మతదేహాన్ని తెనాలి వైద్యశాల మార్చురీకి తరలించారు. జీఆర్పీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మతుడి ఆచూకీ తెలిసిన వారు **7207076614** నంబరులో సంప్రదించాలన్నారు.


# విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న నియోజకవర్గాల ఇన్చార్జ్ (ఆర్సీ) గా పనిచేసేందుకు విలేకరులు కావలెను. వాటిలో నరసరావుపేట, వినుకొండ, పొన్నూరు, తెనాలి, తాడికొండ, మంగళగిరి చిలకలూరిపేట, పెద్దకూరపాడు మండలాల నుంచి దాచేపల్లి, నరసరావుపేట టౌన్, నరసరావుపేట రూరల్, రొంపిచర్ల మండలాలకు విలేకరులు కావలెను. సంప్రదించేందుకు

ఎన్.లక్ష్మినారాయణ

(రీజనల్ మేనేజర్), ఫోన్ నెం 63011 07116


ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## ఐ - ల్యాండ్ సెంటర్ లో న్యాయ అవగాహన సదస్సు




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** జాతీయ న్యాయ సేవల దినోత్సవము సందర్భంగా పిడుగురాళ్ళ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్ పర్సన్ న్యాయమూర్తి టి ప్రవల్లిక మండల న్యాయ సేవాధికార సంస్థ పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి సూచనల మేరకు పిడుగురాళ్ళ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యములో జాతీయ న్యాయ సేవల దినోత్సవ%శీ% సందర్భంగా న్యాయ అవగాహనా సదస్సు నవంబర్ 9 న స్థానిక ఐ-ల్యాండ్ సెంటర్ పిడుగురాళ్ళ పట్టణం నందు నిర్వహించడం జరిగినది. ఈ న్యాయ అవగాహనా సదస్సు నందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె కుమారస్వామి ప్రజలకు న్యాయ పరమైన హక్కులు, చట్టాలను గురించి, జాతీయ న్యాయ సేవల దినోత్సవము యొక్క ప్రాముఖ్యతను తెలియజేసినారు. ఈ కార్యక్రమములో బార్ అసోసియేషన్ సెక్రటరీ కె వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాది ఎస్ కె మౌలాలి, పిడుగురాళ్ళ పట్టణ పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు పి నవ్య, వడ్లమూడి నాగార్జున తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమును విజయవంతం చేసిన బార్ అసోసియేషన్ సభ్యులకు ఇంచార్జ్ న్యాయమూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు.

## టోర్నమెంట్ లో వైజాగ్ బాలురను స్కూల్ లోకి వచ్చి కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

**వెనిగండ్ల జడ్పీ హై స్కూల్ గేమ్స్ లో అవకతవకలపై విచారణ జరిపించాలి**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామం నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ ఎం.గోపి సారధ్యంలో మాల్కం అండర్ 14, అండర్ 17, అండర్ 19, బాల బాలికల ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్స్ క్రీడా పోటీలను 7, 8 తేదీల్లో జరిగాయని, వాటి నిర్వహణలో అవకతవకలు జరిగాయని పేర్కొంటూ పాఠశాల విద్యా శాఖ కమిషనర్ విజయరామరాజుకు ఫిర్యాదులు వెళ్లాయి. ఈ టోర్నమెంట్ లో వైజాగ్ బాలురను స్కూల్ లోకి వచ్చి దారుణంగా కొట్టడం జరిగిందని, దీనికి కారణమైన వారిని వెంటనే శిక్షించాలని, విద్యార్థులకు కనీస భద్రత కల్పించడం విఫలమైన అధికారులపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. స్కూల్ గేమ్స్ గైడ్లైన్స్ కి పూర్తి విరుద్ధంగా ఇక్కడ ఆటలు పోటీలు నిర్వహించినట్లు విద్యార్థి తల్లిదండ్రులు, స్థానికులు పేర్కొన్నారు. అదేవిధంగా మిడ్డిమీల్స్ వండే వారితోనే వంటలు చేయించి అధికంగా బిల్లులు రాసుకున్నారని, ఆడపిల్లలకు కనీస సౌకర్యాలు కల్పించకుండానే బిల్లులు రాసుకున్నారని వారు ఆరోపించారు. వాస్తవాలపై విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని, దుర్వినియోగమైన నిధులను తిరిగి రాబట్టాలని, ప్రభుత్వ గైడ్లైన్స్ అమలు చేయడంలోనూ, విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పీఈటిలతోపాటు స్పోర్ట్స్ నిర్వహణలో అవకతవకలకు సహకరించిన వారిపై కూడా కఠిన చర్య తీసుకోవాలని బాధితుల తరఫున రంగా కోరారు.

## ఘనంగా కార్తీక వన సమారాధనలు





**తెనాలి, మేజర్ న్యూస్ :** కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలో పలుచోట్ల కార్తీక వన సమారాధన కార్యక్రమాలు కోలాహలంగా నిర్వహించారు. స్థానిక మార్కెట్ యార్డ్ లో, రైల్వే ఇన్స్టిట్యూట్, వైకుంటపురం తో పాటు పలు ప్రాంతాల్లో ఆయా కుల సంఘాల పేరుతో పలుచోట్ల కార్తీక వన సమారాధన ఏర్పాటు చేశారు. ఈ వన సమారాధనలో సంఘాలు, స్నేహితులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. యువత ద్విచక్ర వాహనాలతో ర్యాలీలు చేయడంతో పట్టణంలోని ప్రధాన రోడ్లన్నీ రద్దీగా మారాయి. వన సమారాధనల ఏర్పాటులో ఒకరికి మించి ఒకరు పోటీగా ఏర్పాట్లు చేయడంతో పట్టణమంతా ఫ్లెక్సీల మయంగా మారింది. కాపు ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొని సంఘీయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ సంఘీయులంతా సమైక్యంగా ఉండేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. విజయవాడ కనకదుర్గ ఆలయ పాలకమండలి సభ్యులు తోటకూర రమణారావు అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అక్కిసెట్టి వెంకటేశ్వరరావు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు ఏపీడబ్ల్యుసి డైరెక్టర్ దివ్వెల మధుబాబు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాదాల కోటేశ్వరరావు, జనసేన రాష్ట్ర నాయకులు., డాక్టర్ చందు సాంబశివరావు, డాక్టర్ బండ రవికాంత్ ,పుట్ట అప్పారావు, శంకర్రావు, మోహన కృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. తెనాలి డిపో సెంటర్ 15 వార్డు రామలింగేశ్వరపేట రజక సంఘం ఆధ్వర్యంలో చినరావూరు రైల్వే గేట్ దగ్గర గంగానమ్మ తల్లి గుడి దగ్గర జరిగినకార్తీక వన సమారాధన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెనాలి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, 15 వ వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో సుంకర కొండలరావు, మామిడాల సుమన్, రావూరు శీను, మామిళ్ళపల్లి జగదీష్, మేడేపల్లి ప్రభాకర్, శోభనాచలం, మామిడాల సురేష్, దామవరపు అప్పారావు, మామిళ్ళపల్లి రవిశంకర్, బాపట్ల శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు సుంకర నాగరాజు, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక మారీసుపేట లోని డాక్టర్ పావులూరి కృష్ణయ్య చౌదరి కన్వెన్షన్ హాల్లో అమృతలురు మండలం గోవాడ వాస్తవ్యుల 17వ కార్తీక మన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. సందర్భంగా ఉప్పల రజిని కుమారి, విశ్రాంత పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ కాట్రగడ్డ రాధాకృష్ణమూర్తి పోస్టల్ డిపార్ట్మెంట్ చెందిన గోవాడ అప్పారావు, విద్యాశాఖకు చెందిన కొడాలి శ్రీధర్ తదితరులను ఘనంగా సన్మానించారు. మండేరా ధనుంజయరావు ఆలపాటి వీరకుమార్ తలసెల అమర్నాథ్ తుమ్మల జగదీష్ సుధాకర్ రామ్మూర్తి ఉప్పల శేషగిరిరావు పాల్గొన్నారు.

# బీసీలను రాజకీయపార్టీలు అణగతొక్కుతున్నాయి

### దుష్టశక్తులను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది - బీసీవై వ్యవస్థాపకులు బోడే రామచంద్ర యాదవ్





**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక మార్కెట్ యార్డులో జరిగిన చంద్రవంశం క్షత్రియ యాదవ రాజుల 14వ కార్తీక వన సమారాధన ఆదివారం ఘనత నిర్వహించారు. బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొనగా రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్, మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుల శివకుమార్ టిడిపి నాయకులు తాళ్ల వెంకటేష్ మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్ తదితరులు గౌరవాధ్యక్షులుగా పాల్గొన్నారు. పలువురు యాదవ్ సంఘీయులు అభిమానులు పెద్ద సంఖ్యలో విచ్చేయగా మార్కెట్ యార్డ్ అంతా కోలాహలంగా మారింది. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా ముఖ్యఅతిథి బోడే రామచంద్ర యాదవ్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ తెనాలి ప్రాంతంలో యాదవ సంఘీయులకు రాజకీయాల్లో ప్రాధాన్యత ఉందని అన్నారు. అందరూ కలిసి అభివృద్ధిలో భాగస్వాములు అవుతామని పిలుపునిచ్చారు. యాదవ సంఘీయులకు త్వరలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. మాజీ శాసనసభ్యులు అన్నా బత్తుని శివకుమార్ మాట్లాడుతూ యాదవ్ సంగీయులు రాజకీయాలలో దిశా నిర్దేశం చేసే రోజులు వస్తాయని, అందరూ కలిసి ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి బోడే రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో బీసీలను బలహీన వర్గాలను రాజకీయ పార్టీలు అణగద్రొక్కుతున్నాయని రానున్న రోజుల్లో పరిస్థితులు మారనున్నాయని అన్నారు. దుష్టశక్తులను తరిమి కొట్టే సమయం ఆసన్నమైందని తెలిపారు. యాదవరాజులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు. చంద్రవంశ క్షత్రియ యాదవ రాజులకు ప్రపంచంలో పెద్ద చరిత్ర ఉందని భారతదేశం లోనే కాకుండా ఇతర దేశాలలో కూడా పాలకులుగా యాదవులు ఉన్నారన్న సంగతి మర్చిపోవద్దని అన్నారు. దానితోపాటు ఉత్తర భారత దేశంలో అనేక రాష్ట్రాల్లో యాదవులు పాలకులుగా ఉన్నారని తెలుగు రాష్ట్రాల్లో కూడా అటువంటి పరిస్థితి రావాలని ఆయన పిలుపునిచ్చారు. తమను ఓటు బ్యాంకుగా రాజకీయ పార్టీలు చూస్తున్నాయని అలాకాకుండా రాజ్యాధికార కోసం అందరూ సమైక్యంగా కృషి చేయాలని అందుకు బీసీవై పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చిన తరువాత అణగద్రొక్కే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. శ్రీకృష్ణదేవరాయలు, చత్రపతి శివాజీ, కాకతీయులు వంటి ఎందరో యాదవ రాజులు పాలన సాగించారని గుర్తు చేశారు. యాదవ సామాజిక వర్గాన్ని చెందిన ప్రముఖులు తాళ్ల వెంకటేష్, మాగంటి సుధాకర్, డాక్టర్ ఆలా వెంకటేశ్వరరావు, తాటిపోయిన శ్రీనివాసరావు, తాడిబోయిన రమేష్ పలువురు కౌన్సిలర్లు, జడ్పిటిసి మెంబర్లు, మండల పరిషత్ అధ్యక్షులు, ఎంపీటీసీలు, పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భరతనాట్యం సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. కార్యక్రమంలో దొడ్డక ఆది నారాయణ, మైల సుధీర్, పెరుగు బాబు, తట్టుకోళ్ల అశోక్ యాదవ్, కుక్కల వాసు ,తోట రఘురామయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట దుర్గాప్రసాద్, నారాయణ, చెన్ను బోయిన శ్రీనివాసరావు, కరేటి లక్ష్మీనారాయణ, కార్తీక వన సమారాధన కమిటీ సభ్యులు పెద్ద సంఖ్య లో యాదవ సంఘీయులు పాల్గొన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద గల గడ్డిపాటి కళ్యాణ మండపంలో పట్టణ మేదర సంఘం ఆధ్వర్యంలో జరిగిన 5వ కార్తీక వన సమాధాన కార్యక్రమంలో మేదరసంఘం రాష్ట్ర అధ్యక్షులు జరిగే మస్తాన్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసారు. సందర్భంగా మస్తాన్ రావు మాట్లాడుతూ సంఘీయులు అని రంగాల్లో ఎందుకు వెళ్లాలని కోరారు. యువత ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అని పిలుపునిచ్చారు కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు కోడె, పార్వతి, నందికట్ల ప్రసాద్, మాణిక్యరావు, కనికరం రాంబాబు, యోగేష్, చందా శరత్, సిరిగిరి యశస్విని, లీలా ప్రసాద్ రామాంజనేయులు జానకిరామయ్య నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.